# ఆశల పల్లకి

**పో**స్ట్‌మెన్ రమణయ్య మధ్య తరగతి కుటుంబీకుడు. ఇల్లు తప్ప వేరే ఆస్థిపాస్థులు లేవు. అతని భార్య సీతా మహాలక్ష్మి. భూదేవికున్న సహనం, ఓర్పుకల ఇల్లాలు ఆమె. వాళ్ళి ద్దరికి మొదటి





– చిత్రజల్లి ప్రసాద్

సంతానం ఆడ పిల్ల పేరు విశాలి. ఆ తరువాత మూడుసార్లు సీతామహాలక్ష్మమ్మ గర్భం ధరించడం రమణయ్య స్కానింగ్ ద్వారా ఏ బిడ్డ పుడతాడో తెలుసుకోవడం మగ బిడ్డ కాకపోతే భ్రూణ హత్య చేయించడం పరిపాటి అయిపోయింది. ఈసారి మగ బిడ్డ అని తెలియడంతో, అతని ఆనందానికి అవధుల్లేవు. కానీ ఆమె చాలా నీరసించి పోయింది. పుట్టుకతోనే అంధుడైన బిడ్డను కని రమణయ్య చేతుల్లో పెట్టి ఆమె కన్ను మూసింది.

భార్యపోయిన బాధను, కొడుకుని చూసుకొని అతనుమరచిపోయాడు. ప్రాణం కంటే మిన్నగా పెంచే ఆ బిడ్డకు రాఘవేంద్ర అని పేరు పెట్టుకుని మురిసిపోతున్నాడు. కన్న కూతురు విశాలిని పని పిల్లకంటే హీనంగా చూస్తుంటాడు. పిల్లలంతా 'గుడ్డోడు'' అని పిలుస్తూ వుండడం చూసి కొడుకు నిబ్లైండ్ స్కూల్లో చేర్పించి చదివిస్తుంటాడు. రమణయ్య ఇంటికి ఎదురు ఆనందరావు ఇల్లు ఆయనది కూడ పోస్ట్‌మేన్ వృత్తే, రమణయ్య పని చేసే బ్రాంచిలోనే పని చేస్తుంటారు.... ఇద్దరు మంచి స్నేహితులు

ఆనందరావు భార్య నిర్మలమ్మ పేరుకు తగినట్లు. నిర్మలమైన మనసుకలది ఆమె వారికి ఒక్కడే కొడుకు భాస్కర్. విశాలి కంటే రెండేళ్ళు పెద్దవాడు. విశాలి తన ఇంట్లో పోగొట్టుకున్న ఆదరాభిమానాలు ఆనందరావు గారింట్లో పొంది తన బాధలను మరచిపోతూ వుంటుంది. విశాలిని వాళ్ళు కన్న బిడ్డలా చూస్తూ వుంటారు.

రమణయ్యలో కొడుక్కి ఎలాగైనా చూపు రప్పించాలనే ఆశ స్థిరంగా ఏర్పడింది. అందిన చోటల్లా అప్పులు చేసి ఆస్పత్రుల చుట్టూ త్రిప్పుతూ వుంటాడు. మద్రాస్‌లో ఫారిన్ రిటర్న్‌డ్ డాక్టరు కళ్ళు తీసి కళ్ళు అమరుస్తున్నారన్న వార్త పేపర్లో చూసి పెద్ద మొత్తం వడ్డీకి తీసుకుని విశాలితో సహా మద్రాస్ వెళ్లాడు. దారిలో భాస్కర్ ఏదీ కోరితే అది మరుక్షణం అందించేవాడు. డాక్టరు పరీక్ష చేసి రెండు రోజుల్లో ఆపరేషన్ చేస్తాను. చూపు వస్తుందని రమణయ్యతో చెబుతాడు, రమణయ్య మనసంతా ఆనందంతో పొంగిపోయింది.

విశాలి తమ్ముడికి రేయింబవళ్ళు సేవలు చేసింది. రమణయ్య కొడుకుని ముద్దుగా 'బుజ్జి' అని పిలుస్తాడు. ఆపరేషన్ పూర్తయింది. 5వ రోజు కట్లు విప్పారు. 'బుజ్జి'కి చూపు వచ్చింది. తొమ్మిది సంవత్సరాలు గాఢాంధ కారంలో మునిగిపోయిన అతని కళ్ళు ఒక్కసారిగా ఈ లోకపు వెలుగును చూశాయి. రమణయ్యకు మరో జన్మ ఎత్తినట్లుగా వుంది. డాక్టరుగార్కి కృతజ్ఞతలు తెలియజేసి తిరుగు ప్రయాణం అవుతాడు రమణయ్య. కానీ కొడుకు మద్రాసంతా కళ్ళార తిరిగి చూడాలని వుందంటాడు. తీసుకు వచ్చిన డబ్బు ప్రయాణ ఖర్చులకు మాత్రమే వుంటుంది. రమణయ్య కొడుకు కోరిక తీర్చడం కోసం తన భార్య ప్రేమతో విశాలికి ఇచ్చిన బంగారు చెవి బుట్టలు, చెయిన్, లాకెట్ అమ్మేస్తాడు. విశాలిలో దుఃఖం కట్టలు తెంచుకు ప్రవహించింది. చనిపోవాలన్నంతగా బాధ పడింది. కనికరంలేని కన్న తండ్రి కాఠిన్యాన్ని తలచి, తలచి ఎవ్వరికీ కనపడకుండా ఏడ్చింది. ఆ విషయం విని ఆనందరావు వాళ్ళు ఆ పసి మనసును ఓదార్చి చాలా బాధపడతారు.

కాలంతో పాటు రమణయ్య అప్పులు స్పీడ్‌గా పెరిగిపోతూనే వున్నాయి. విశాలి పెళ్ళికి ఎదిగింది. 'బుజ్జి' డిగ్రీ పూర్తి చేశాడు తనపై తండ్రికి వున్న పిచ్చి ప్రేమను అలుసుగా తీసుకున్న బుజ్జి విలాసంగా తిరుగుతూ వుంటాడు. స్నేహితులతో ఇంట్లోనే పేక ఆడడం, మందు కొట్టడం చేస్తూ ఉంటాడు. అవే విశాలిని, తనకు స్నేహితులకి, వండి వడ్డించే యంత్రంలా చూస్తాడు, అప్యాయత అనురాగం రవ్వంతైనై తమ్ముడిగా ఆమె మీదలేదు. రమణయ్య కొడుకు కోసం ఉద్యోగ ప్రయత్నం చేస్తూ, తమ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం వేయిస్తానని కొడుకుతో అంటాడు. "అలాంటి వెధవ విలువ తక్కువ ఉద్యోగాలు తను చెయ్యనని, నలుగురిలో వున్నప్పుడు 'బుజ్జి' అని పిలవవద్దని తండ్రిని హెచ్చరిస్తాడు రాఘవేంద్ర..... కొడుకు అగౌరవంగా మాట్లాడడంతో రమణయ్య మనసు గాయపడింది కానీ. ఏమీ అనలేక మౌనం వహించేవాడు.

విశాలి పెళ్ళీడుకి వచ్చింది వివాహం ఎప్పుడు? అన్న తన మిత్రులు, సహ ఉద్యోగుల ప్రశ్నలు విని వారిపై విరుచుకు పడతాడు. కొడుక్కి ఉద్యోగం వచ్చిన తరువాతే ఏదైనా అనవసరంగా తన స్వంత విషయాల్లో కలగచేసుకోవద్దని వారికి వార్నింగ్ ఇస్తాడు. ఆనందరావు అతన్ని చూసి జాలి పడతాడు. విశాలి, భాస్కర్‌లు, ఒకరి నొకరు మనస్ఫూర్తిగా ప్రేమించుకుంటారు. వారి ప్రేమను భాస్కర్ తల్లిదండ్రులు కూడ ఆశీర్వదిస్తారు. విశాలి పుట్టిన రోజున ఏ ఆభరణాలైతే తన తండ్రి మద్రాస్‌లో అమ్మాడో. అలాంటివే ఆనందరావు నిర్మలమ్మలు తనకు బహుమతిగా ఇవ్వడం చూసి, పట్టరాని సంతోషంతో వుప్పొంగిపోయింది. కనిపించే దేవుళ్ళని వారి పాదాలకు కన్నీటితో నమస్కరించింది.

రాఘవేంద్ర తండ్రితో వాలంటరీ రిటైర్మెంట్ పెట్టి వచ్చిన డబ్బుతో తనకు బ్యాంకులో ఉద్యోగము ఇప్పించమని, హెచ్చరికలా చెబుతాడు. కానీ ఆ డబ్బుతో అప్పులు తీర్చి ఇల్లైనా నిలబెట్టుకోవాలనుకుంటాడు. అవ్యాజమైన కొడుకు మీద ఆయనకున్న ప్రేమ రాఘవేంద్రకు బ్యాంకులో ఉద్యోగమొచ్చేలా చేసింది. ఆనందరావు, రమణయ్యను వొప్పించి విశాలిని తన కోడలిగా చేసుకుంటాడు. కానీ కట్న మియ్యకుండా కూతుర్ని ఆ యింటి కోడలిగా చేశానన్న ఆలోచన ఆయన మనస్సులో మచ్చుకైనా ఉండదు. ఏదో పెద్ద భారం వదలిపోయినట్లుగా రిలాక్సవుతాడు.

రాఘవేంద్ర ఉద్యోగనిమిత్తం హైదరాబాద్‌లో వుంటాడు. విశాలి పెండ్లికి రమ్మని తండ్రి పిలవడానికి వెళ్ళిన రోజు. కులం మతం మరచి చర్చిలో పెళ్ళి చేసుకుంటున్నందుకు తను రానంటాడు. ఇలా మాటి, మాటికి వచ్చి నలుగురిలో పోస్ట్‌మేన్ కొడుకుగా అవమాన పరచవద్దని. బ్యాంకులో తనతో పాటు పనిచేసే అమ్మాయిని వివాహం చేసుకొనే రోజు కబురు చేస్తాను వచ్చి నాలుగు అక్షింతలు వేసి వెళ్ళమని శాసిస్తాడు. చేసిన అప్పులతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తన వద్ద నుండి ఒక్క పైసా కూడ ఆశించవద్దని అవమానించి పంపుతాడు కొడుకు.

కన్న కొడుకు ఆదరణలో తన శేష జీవితం ఆనందంగా గడచిపోతుందనుకున్న రమణయ్య ఆశలన్నీ, అడియాసలై పోయాయి. కొండంత దిగులుతో ఆలోచించి, ఆలోచించి చిక్కి శల్యమైపోయాడు. అందరి ముందు కొడుకుని చూసుకొని గర్వంగా తిరిగిన రమణయ్య ఆ ఊరిలో ఉండలేక ఎటో వెళ్ళిపోతాడు. ఇల్లు అప్పుల వాళ్ళు స్వాధీనం చేసుకుంటారు.

విశాలి కోడలుగా తమ ఇంట కాలు పెట్టిన వేళా విశేషం. ఆనందరావుకి బాగా కలిసి వస్తోంది. కొడుకు పట్నంలో పెద్ద మెడికల్ షాపు. స్కూటర్ ఏజన్సీ పెట్టి బాగా సంపాదిస్తారు. వీడని మమతానురాగాలవల్ల తండ్రి కోసం అన్ని చోట్ల వెదికిస్తుంది విశాలి, కానీ రమణయ్య జాడ తెలియదు. విశాలి పండంటి బిడ్డను కంటుంది.


ఒక రోజు ఆనందరావు భార్యతో కలసి విజయవాడలో తన స్నేహితుడి కొడుకు మ్యారేజ్ ఫంక్షన్‌కి వెళ్ళి వస్తుండగా, వర్షం కుండపోతగా కురుస్తుంది కారును ఓ ప్రక్కగా ఆపి, వర్షం తగ్గిన తరువాత బయలుదేరవచ్చునని చూస్తూ ఉండగా, రోడ్డు దాటుతున్న వ్యక్తిని చూసిన ఆనందరావు కారుదిగి వెళ్ళి 'రమణయ్య' అని పిలుస్తాడు. అతనికి పిలుపు వినిపించదు. ఆ వ్యక్తి ప్రక్కనే వున్న సత్రంలోకి వెళ్లాడు. ఆనందరావు, నిర్మలమ్మలు కూడ సత్రంలోకి వెళ్ళి ఆ వ్యక్తి గురించి వాకబు చేస్తారు సత్రం గుమాస్తా ఆ వ్యక్తి వుండేగది చూపి వెళ్ళిపోతాడు.

చలికి వణుకుతూ దుప్పటి ముసుగులో పడుకున్న ఆ వ్యక్తి ముఖంపై దుప్పటి తీసి 'రమణయ్యా' అంటాడు ఆనందరావు. పొరలి వస్తున్న దుఃఖాన్ని ఆపు కొంటూ జీవశ్చవంలా వున్న రమణయ్య శుష్కించిన శరీరంతో నీటి చెమ్మ ఏమూలన దాగివుందో ఒక్కసారిగా కళ్ళల్లోకి పొంగి పొరలింది. సన్నని జీర గొంతుతో నువ్వా "ఆనందం" అంటాడు. ఆనందరావు అతన్ని అన్ని

### ట్రెండ్ మార్చాలి!

*శ్రీహరి ఇకముందు యాక్షన్ ఓరియంటెడ్ చిత్రాల జోలికి పోకుండా పెర్ఫామెన్స్‌కి అవకాశం ఉన్న చిత్రాల్ని ప్లాన్ చేసుకోవాలి. లేకపోతే శ్రీహరి చిత్రాలనేసరికి అరుపులూ.... ఘోష.... పోట్లాట... చివర్లో నీతి సూత్రాలూ ఉంటాయన్న ఇంప్రెషన్‌లో ఉన్నారు ప్రేక్షకులు.*

*ఎవడ్రా రౌడీ? చిత్రం తర్వాతైనా శ్రీహరి మారితే మంచిదే!*





## కలలు నిజమేనా?

*సుస్మితాసేన్‌కి కలల ప్రపంచంలో విహరించడమంటే ఇష్టముంటుంది. కలలో మనం చేయాలనుకున్నది చేసేయొచ్చు. సాధించాలనుకున్నది సాధించొచ్చు. ప్రాణం కుదుటపడుతుంది! అంటోంది. అయితే కలలు నిజమౌతాయా? అంటే, నేను సాధించినవన్నీ ముందు కలలుగా ఎంజాయ్ చేసినవే! అంటోంది కన్‌ఫర్మ్‌డ్‌గా- నిజంగా అంతేనంటారా?*

వివరాలు అడిగి లోపల నీరసంతో పడిపోయాడు రమణయ్య. నిర్మలమ్మ అతని తల మీద చెయ్యి ఉంచి, వొళ్ళు కాలిపోతోంది ఆస్పత్రికి తీసుకు వెళదాం పదండి అంటుంది. ఇద్దరు గుమాస్తాల సాయంతో కారులో పడుకోబెట్టి హాస్పిటల్‌కి తీసుకువెళ్ళారు. డాక్టర్ అతనికి టైఫాయిడ్ అని చెబుతాడు. ఆనందరావు ఫోన్ చేసి విశాలి, భాస్కర్‌లను రప్పిస్తాడు. తండ్రిని ఆ పరిస్థితిలో చూసిన విశాలి తల్లడిల్లిపోతుంది. పది రోజులు రేయింబవలు సేవలు చేసి తండ్రిని బ్రతికించుకుంటుంది.

ఏ బిడ్డనైతే చీదరించుకుని అష్టకష్టాల పాలు చేశాడో ఆమె తన ప్రాణం కాపాడిందని తెలిసి విపరీతంగా బాధపడతాడు రమణయ్య. "నన్ను క్షమిస్తావా? అమ్మా" అంటాడు. జన్మనిచ్చిన తండ్రి మీరు అలా అనకూడదు" అన్నీ మరచి సంతోషంగా వుండండి నాన్న' అని తమ్ముడి అడ్రస్ ఇవ్వమని అడుగుతుంది విశాలి. ప్రక్కలో బాంబు పడ్డట్లు బెదిరిపోయి "వద్దమ్మా వద్దు. వాడ్ని ఇక్కడికి పిలవద్దు. ఇహ నా దగ్గర ఏమీ లేదు వాడు నన్ను పీక్కు తినడానికి. వాడికి మనం వున్నామన్న జ్ఞాపకమే లేదు. వాడ్ని మరచిపొమ్మని చెబుతాడు.

రమణయ్యని తన ఇంటికి తీసుకువెళ్తాడు ఆనందరావు. భాస్కర్ కూడ అతన్ని ప్రేమగా చూస్తాడు. పూర్తిగా ఆరోగ్యం చేకూరి రమణయ్య ప్రశాంతంగా వున్నాడు. ఒక రోజు ఉదయం పిచ్చాపాటీ మాట్లాడుతూ "ఆనందం! రాఘవేంద్ర ఇలా మారిపోతాడు అనుకుంటే వాడి కోసం ఇంత ఖర్చు చేసేవాడిని కాదు" అంటాడు. నీ శక్తినంతా ధారపోసి నీ కొడుకు కళ్ళల్లోని చీకటి తెరలు తొలగించావే గాని, అతని కళ్ళల్లో ఏర్పడ్డ అహంకారపు పొరలు తొలగించలేకపోయావు. అవధులు మించిన మమకారం శాపంగా మారుతుంది ఈ రోజుల్లో" బాధపడకు రమణయ్య కాలం ఎప్పుడూ ఒకే విధంగా వుండదు అంటాడు.


ఆనందరావు విశాలిని పిలిచి "ఆ కవరు" మీ నాన్నగారికి ఇవ్వమ్మా" అంటాడు. విశాలి కవరు తీసుకు వచ్చి ఇవ్వబోతే రమణయ్య తీసుకోకుండా అదేమిటో చెప్పనిదే తీసుకోనని మొండికేస్తాడు ఆనందరావు నవ్వుతూ నీకు తెలియకుండా నీ శ్రీమతి అదే మా వియ్యంకురాలు విశాలి కోసం చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్ ఇప్పుడది రెండింతలయింది." రమణయ్య ఆశ్చర్యానికి అంతులేదు. "అవును రమణయ్య కొడుకు మీదున్న పిచ్చి ప్రేమలో పడి, విశాలి పెళ్లి చేయలేకపోతావేమో నన్న ముందు ఆలోచనతో ఈ విషయం రహస్యంగా వుంచమని నాతో ప్రమాణం చేయించుకుని మరీ దాచుకుంది అంటాడు ఆనందరావు.

చనిపోయి కూడ తనకు మంచి చేస్తున్న భార్య రూపం రమణయ్య కళ్ళల్లో కదిలాడికళ్ళు చెమ్మగిల్లాయి. దీర్ఘంగా నిట్టూర్చి. "నేనేం చేసుకోను ఆనందం నాకిక ఏ కోరికలు, ఆశలు లేవు." కానీ కట్నమివ్వకుండా పెద్ద మనస్సుతో నా బిడ్డను నీ ఇంటి కోడలిగా చేసుకున్నావు. కడ తేరబోయిన నా ప్రాణాన్ని ఆదుకొని నిలబెట్టారు మీరు. నా బహుమతిగా అల్లుడిగారికి ఇవ్వు" అంటాడు రమణయ్య "అనురాగం, ఆప్యాయత, అణుకువ అన్నీ మూసిపోసిన ప్రతి రూపం నా కోడలు. అన్నింటిని మించిన మంచి మనసు ఆమెకుంది. ఆమె చాలు మాకు అలాంటి విశాలిని నేను డబ్బుతో బేరీజు వెయ్యలేదు. కాబట్టి ఆ డబ్బు నువ్వే తీసుకో రమణయ్య" అంటాడు ఆనందరావు.

"అవును నాన్న అమ్మ ఎంతో ప్రేమతో దాచుకున్న డబ్బది. అది తీసుకుని అప్పు తీర్చి మన ఇంటిని మనం స్వాధీన పరచుకుందాం. మీరిద్దరు ఎంతో ప్రేమతో కట్టుకున్న ఇల్లు అమ్మ జ్ఞాపకార్థంగా నిలిచిపోతుంది. దయచేసి కాదనకుండా తీసుకోండి నాన్న" అని విశాలి ప్రాధేయపడుతుంది. అమ్మాయి ఆలోచన చాలా బాగుంది కాదనవద్దన్న ఆనందరావు దంపతులు ఆ క్షణంలో రమణయ్య కళ్ళకు ఆది దంపతుల్లా కనిపించారు. మనషుల్లో దేవుళ్ళుంటారన్న మాట ప్రత్యక్షంగా చూసినట్లుంది.

ఆనందరావు రమణయ్యలు డబ్బు తీసుకుచ్చి ఇంటిపై ఉన్న అప్పు తీర్చి ఇల్లు బాగు చేయిస్తారు. రమణయ్యకి కొండంత బలం వచ్చినట్లుంది. భాస్కర్ మామగారికి మెడికల్ షాపు బాధ్యతలు అప్పగించి స్కూటర్ కంపెనీ ఏజన్సీలో నిమగ్నమైపోతాడు. వారి ప్రేమాదరణలో రమణయ్య కొడుకుని పూర్తిగా మరచిపోయాడు. కొడుక్కి తన వాళ్ళు వున్నారన్న విషయమే గుర్తుకు రాలేదు. రమణయ్యకు మరో జన్మ ఎత్తినట్లుగా వుంది. తల్లిదండ్రుల 'ఆశల పల్లకి' అవసానకాలంలో కొడుకులు మోస్తారనుకోవడం ఒట్టి భ్రమగానే మిగిలిపోయింది.

✳



## ఏం హక్కుంది?

*రాణి మంచిదంటూ నాముందు మాట్లాడి నామీద బురద జల్లుతూ నాకు వేరే హీరోలతో లింకులు పెట్టేవాళ్ళని గురించి నేను పట్టించుకోను. ధైర్యంగా మాట్లాడేవాళ్ళంటే ఇష్టపడతాను. అలాంటి వారి మాటల్ని పట్టించుకుంటాను. పిరికిపంద చేష్టల్ని అసహ్యించుకుంటాను. య్యాస్... నాకు చాలామంది హీరోల్తో లింకుంది. ఈ ప్రశ్న మా పేరెంట్స్ కూడా అడగలేదు. వేరేవాళ్ళకు ఏం హక్కు ఉంటుంది అడగటానికి? అంటోంది రాణి ముఖర్జీ సీరియస్‌గా.*